ఓర్పుతో నేర్పుతో
ఒంటరిగా ఇంటిని
చక్కదిద్దుకున్న
ఓ ఇల్లాలి
కథ?

# మనోగతం


మధు
కథ

రాత్రి తొమ్మిదవుతుండగా శేఖర్ మోటార్ సైకిల్ వెనుక అతనికి ఆనుకుని కూర్చుని స్వర్గలోకాల్లో విహరిస్తున్న అనుభూతిని పొందుతున్న రమణి, శేఖర్ సడన్ బ్రేక్ వేయడంతో ఈ లోకానికి వచ్చింది.

"రమా! రేపు ఆదివారం కాబట్టి మనం సంజీవయ్య పార్కుకెళ్లి రోజంతా ఎంజాయ్ చేద్దాం. ఇంట్లో వాళ్లకి ఏమని చెప్తావో, ఎలా మేనేజ్ చేస్తావో నీ ఇష్టం. సరిగ్గా తొమ్మిది గంటలకు బస్టాప్ దగ్గరకు రావాలి సుమా!" అని ఒక ఫ్లయింగ్ కిస్ ఇచ్చి బైక్ స్టార్ట్ చేసుకుని వెళ్లిపోయాడు. ఇంటి సందు చివర బైక్ దిగిన రమణి "రేపు ఇంట్లో వాళ్లకు ఎలా బురిడీ కొట్టించాలా" అని ఆలోచిస్తూ ఇల్లు చేరింది.

"సంధ్య పుట్టినరోజు పార్టీ ఎలా జరిగిందమ్మా?" అని తల్లి ప్రశ్నించేవరకూ తాను ఈరోజు ఇంట్లో అబద్ధం చెప్పి శేఖర్‌తో ఫస్ట్‌షో సినిమాకెళ్లినట్లు గుర్తురాలేదు రమణికి. తల్లి ప్రశ్నకు విసుక్కుంటూ "సంధ్య వాళ్లకేం బాగా వున్నవాళ్ళు ఏ చిన్న ఫంక్షనైనా బాగా ఘనంగా జరుపుకుంటారు. మనలా కాదు" అని విసురుగా సమాధానం ఇచ్చింది. తల్లి సావిత్రమ్మ ముఖం చిన్నబుచ్చుకుంది.

"అమ్మాయ్ సాయంత్రం పోస్టులో నీకీ ఉత్తరం వచ్చిందే" అంటూ అందించారు తండ్రి నారాయణగారు. ఫ్రం అడ్రస్ చూసి ఎగిరి గంతేసి "ఎన్ని రోజులైందో లక్ష్మి దగ్గరినుండి లెటర్ వచ్చి! ఇన్ని రోజుల విశేషాలు ఒకేసారి రాసినట్టుంది. అందుకే కవర్ ఇంత బరువుగా వుంది" అనుకుం



టూ "అమ్మా! త్వరగా అన్నం పెట్టు తినేసి ఈ బరువైన ఉత్తరాన్ని చదువుకోవాలి!" అని చకచకా డ్రస్ మార్చుకుని అన్నం తిని తన మంచంపై వాలి కవరు చింపి చదవడం మొదలుపెట్టింది రమణి.

మైడియర్ రమణీ!

ఎలా వున్నావు? నీ దగ్గరినుండి ఉత్తరం రాక చాలా రోజులైంది. కారణం నాకు

తెలుసులేవోయ్! నన్నుకూడా మరిపించే స్నేహితుడు నీకు దొరికాదుకదా! మీ ఇద్దరి ప్రేమ వ్యవహారం ఎంతవరకు వచ్చింది? ఏమంటున్నాడు నీ శేఖర్? నీవు పంపిన అతని ఫోటో చూశాను. అందగాడే సుమా! మీ వ్యవహారం ఇంట్లోవాళ్లకు తెలిసిందా! అయినా పెళ్లికి తొందర పడవద్దు! నీ కాళ్లమీద నీవు నిలబడ్డాకనే పెళ్లి విషయం ఆలోచిస్తే మంచిదేమో! పెళ్లికి తొందరపడి నేను కోల్పోయినదేమిటో ఇంతవరకు ఎన్ని లెటర్స్ రాసినా ఒక్కదాన్లోకూడా నేను ప్రస్తావించలేదు. కానీ ఇప్పుడా అవసరం వచ్చినట్లు నాకు తోస్తోంది. అందుకే బాగా ఆలోచించిన మీదట ఇంతవరకూ ఎవరికీ! చివరకు భానుకు కూడా తెలియని నా మనోవేదనను నీ ముందు పెడుతున్నాను''

''మూడంతస్తుల మేడ, కారు, ఇంటినిండా నౌకర్లు, ప్రేమించి పెళ్లాడిన భర్త అత్త ఆరళ్ళు, ఆడబడుచుల పోరు లేని నాకు ఇంకే కష్టాలున్నాయని ఆశ్చర్యపోకు''

నీకు తెలుసు నేను చిన్నప్పటినుంచీ ఎలా పెరిగానో! ఇంట్లో ఆఖరిదాన్ని కావడంవల్ల నేను ఆడింది ఆటగా పాడింది పాటగా నా పదహారేళ్ల జీవితం గడిచిపోయింది.' ఆ వయసులో ఏ పువ్వు విరిసినా నాకోసమే! ఏ కోయిల కూసినా నాకోసమే అనుకునేదాన్ని! నీకు గుర్తుందా! నా పదిహేనోఏట పుట్టినరోజునాడు వర్షం కురుస్తోంటే మా అమ్మ వద్దని వారించినా నిన్ను బయటకు లాక్కెళ్లి వర్షంలో తడిశాను. ఆ చినుకులే ముత్యాల్లాగా సంబరంగా దోసిళ్లతో పట్టుకుని నీపై విసిరాను. పారే నీటిలో కాగితం పడవలు వేసి వాటివెంట పరిగెత్తేవాళ్లం''

''చిన్న చిన్న పిల్లలను ఒకేచోట చేర్చి వారితో కలిసి గాలిపటాలు ఎగురవేసేవాళ్లం. హోలీరోజు నేను చేసే అర్భాటానికి అంతే వుండేదికాదుకదా! వయసొచ్చిన ఆడపిల్లలు విచ్చలవిడిగా తిరక్కూడదని అమ్మ చెప్పినా పెడచెవిన పెట్టేదాన్ని. అందుకేనేమో ఇప్పుడు ఆ సందడీ, సరదా నాపై అలిగాయి కాబోలు నా ఛాయలకు కూడా రానంటున్నాయి. ఇది వయసు తెచ్చిన మార్పుకాదు. మనసుకొచ్చిన వార్ధక్యం.

రమా! ఇంటర్‌లో ఇద్దరం వేరే కాలేజీల్లో చేరడంతో అప్పుడప్పుడూ కలుస్తున్నా మనం కొంచెం దూరం కావలసి వచ్చింది. సరిగ్గా ఆ సమయంలోనే నాకు భానుతో పరిచయం కలిగింది. తెల్లనివన్నీ పాలనీ, మనకు నచ్చినదే మంచిదనీ భ్రమించే వయస్సది. భాను మొదటినుండి రిజర్వ్డ్‌గానే వుండేవాడని ఆ మధ్య నీకు పరిచయం చేసినప్పుడు గమనించే వుంటావనుకుంటాను. అదే అతని ప్రత్యేకత!! అని నాకనిపించేది. అతని పరిచయంతో నాలో చురుకుదనం, ఉత్సాహం రెట్టింపయ్యాయి. అతనికి అందంగా కనిపించాలన్న ధ్యాసతో ఇంట్లో వున్నప్పుడు ఎక్కువ టైం అద్దం ముందే గడిపేదాన్ని. అలాగని చదువును నిర్లక్ష్యం చేయలేదు. క్లాస్ ఫస్ట్ వచ్చేదాన్ని. భాను చదువులో ఏవరేజ్‌గా వుండేవాడు.

ఇంట్లో వాళ్ల కళ్లుగప్పి, అబద్ధాలు చెప్పి భానువెంట సినిమాలకు, షికార్లకు తిరిగేదాన్ని. ఏకాంతంలోకూడా అతను హద్దులు దాటకపోవడం అతనిపట్ల నా ఆకర్షణను

రెండింతలు చేసింది. (కానీ దేవినీ మనస్ఫూర్తిగా స్వీకరించడని తర్వాత అనుభవమైంది). వరుసగా రెండు రోజులు సెలవులు వస్తే స్పెషల్ క్లాసులున్నాయని ఇంట్లో అబద్ధాలు చెప్పి భానుతో సరదాగా గడిపేదాన్ని. అతనికి ఎందరు స్నేహితులున్నా, నేను అతనితో వుంటే ఎవరు పిలిచినా ఏదో సాకు చెప్పి వారితో వెళ్లకుండా నాతో గడిపేవాడు. అతనితో వున్న టైంలో ఎక్కువసేపు నేనే వాగేదాన్ని. అతను శ్రోతగా వుండిపోయేవాడు. దానివల్ల అతను నాకు ప్రాముఖ్యం(?) ఇస్తున్నట్టు అనిపించేది. జీవితం ఇంద్రధనుస్సులా మురిపించేది. ప్రపంచంలో నా అంత అదృష్టవంతురాలు లేదని సంబరపడేదాన్ని. అతనికోసం దేన్ని వదులుకోవడానికైనా సిద్ధపడడానికి నాకు ఎక్కువ కాలం పట్టలేదు''

''నీకు తెలుసుగా మా వదిన ఆవులించకనే పేగులు లెక్కపెట్టే రకమని! నా వాలకాన్ని ఆమె త్వరలోనే పసిగట్టింది. ఒకరోజు నన్ను అమ్మా నాన్నల ఎదుట నిలదీసి అడిగితే నేను నిజం చెప్పాను. పెళ్లంటూ చేసుకుంటే భానునే చేసుకుంటానని. అది విని ఇంట్లో అందరూ నన్ను విమర్శించారు. తిట్టారు. కొట్టారు. కాలేజీకి వెళ్లకుండా నిర్బంధించారు. భాను నా సిట్యుయేషన్ అర్థం చేసుకుని వాళ్ల ఇంట్లో వాళ్లను ఒప్పించి ఒకరోజు వాళ్ల నాన్నగారితో సహా మా ఇంటికి వచ్చారు. వాళ్ల నాన్నగారు నన్ను చూడగానే ముచ్చటపడి వాళ్లకు ఒక్కడే కొడుకైనందువల్ల తాము ఈ పెళ్లికి అంగీకరిస్తున్నట్టు చెప్పగానే మావాళ్లు కొంచెం శాంతించారు. ఎందుకంటే కులంచెడ్డా సుఖం దక్కాలన్నది మన మిడిల్‌క్లాస్‌వాళ్ల సిద్ధాంతం అని నేననుకుంటాను. భానువాళ్ల ఆస్తిపాస్తులే మావాళ్ల నోళ్లు మూయించాయి. ఇవన్నీ నీకు చెప్పడానికి అప్పట్లో నాకు వీలుపడలేదు. మా పరీక్షలైపోగానే మా పెళ్లి

## రచనలు



ప్రపంచంలో అన్ని దేశాలలోమా ఇటీవల అనువాదాల ప్రచురణ ఎక్కువైంది. 1977లో సోవియట్ యూనియన్‌లో 6,937, పశ్చిమ జర్మనీలో 6,558, స్పెయిన్‌లో 5,097 అనువాద రచనలు వెలువడినాయి. ఆ తరువాత చెప్పుకోదగిన దేశాలు పోలెండ్ (2,843), జపాన్ (2,489), అమెరికా (1,604), డెన్మార్క్ (1,918), ఇంగ్లండ్ (1,176), టర్కీ (1,000).

— ధరణీ ప్రగడ సత్యమూర్తి

భాను తల్లిదండ్రుల అంగీకారంతో జరిగింది. నా తరఫునుండి పెళ్లికి హాజరైంది నీవొక్కదానివేకదా! అప్పుడు నా వెంట ఎవరూ లేకున్నా ఈ ప్రపంచం మొత్తం నా పక్షమైనట్టు పొంగిపోయాను. నా తల్లిదండ్రులు నాకు గుర్తురాకుండా అన్నీ తానై నిలిచిన భానునే నా ప్రపంచం అయిపోయాడు. అలా ఒకరితో ప్రమేయం లేకుండా ఇద్దరం నాలుగు సంవత్సరాలు ఎంతో ఆనందాన్ని అనుభవించాము. అతన్ని నేను ఏదీ కోరేదాన్నికాదు. నా మనసెరిగి మసులుకునేవాడు. ఆ కాలంలోనే రమ్య, రవిలకు తల్లినయ్యాను. ఇలాగే జీవితాంతం గడిస్తే తనను మర్చిపోతాననుకున్నాడేమో భగవంతుడు సడన్‌గా నా జీవనసరళిని వక్రమార్గం పట్టించాడు.

మా అన్యోన్యతను చూసి ప్రపంచానికి కన్నుకుట్టింది. మా సంతోషానికి గ్రహణం పట్టింది. అదివరకు ఎప్పుడైనా పార్టీల్లో తప్ప డ్రింక్స్ తీసుకోని భానుకు ఇప్పుడు అది నిత్యావసరమైంది. మొదట్లో ఆఫీసునుంచి వచ్చాక సాయంత్రాలు స్నేహితులతో వెళ్లి తాగివచ్చేవారు. అదేమని నేనడిగితే ఏదో ఒక సాకు చెప్పేవారు. సంపాదించే మగవాడు ఆమాత్రం తాగకపోతే వాడికి స్నేహితులముందు విలువ వుండదనే వాడు. చెడ్డ అలవాట్లను ప్రోత్సహించేవారు స్నేహితులే కారని నేనన్నాను. మనుపటి మా సంతోషమయ జీవితాన్ని గుర్తుచేశాను. నేను చెప్పినప్పుడు విన్నట్టుగానే ప్రవర్తించినా, సాయంత్రాలు అతని అలవాటులో మార్పు వుండేదికాదు. ఈ విధంగా తాగుడు వ్యసనం మా సంసారంలో మహమ్మారిలా ప్రవేశించింది.

దీనికంతటికీ కారణం నన్ను పెళ్లిచేసుకోవడమేనని అత్తమామల సణుగుళ్లు మొదలయ్యాయి. వాళ్లు అతని ఎదురుగా ఏమీ అనేవారుకాదు. ఇంట్లో అతను లేని సమయంలో నాకు ఉపదేశాలు మొదలుపెట్టేవారు. అందుకే ఒకరోజు భానుతో చెప్పాను. నామీద కోపం వుంటే నన్ను కొట్టు! తిట్టు! కానీ నువ్వు తాగుడుకు దూరంగా వుండమని. కానీ చెవిటివాడిముందు శంఖు ఊదినట్టే అయింది నా పని. అతని ఈ మధ్యంతర అలవాట్లకు నా ప్రమేయం ఎంతవరకు వుందో నాకు ఇప్పటికీ అర్థంకాని విషయంగానే నిలిచిపోయింది. నేను ఏనాడూ అతని మాటకు ఎదురుచెప్పలేదు. అతని మాట కాదని దురుసుగా ప్రవర్తించలేదు. కానీ పదిమంది చెడు స్నేహితుల బలంముందు నా ప్రేమ బలహీనమైపోయింది.

క్రమంగా అతను ఉదయాలు ఆఫీసుకు కూడా వెళ్లడం మానేసి స్నేహితులతో గడపడం మొదలెట్టాడు. మా ఆర్థిక పరిస్థితి మెరుగుపడడంతో ఏకాలంనాటి స్నేహితులో తాము తిరిగి రాకపోకలు పెంచారు. బెల్లం ఉన్నచోటే ఈగలుంటాయని వాళ్లను చూస్తే నాకనిపించేది. ఈ చిన్న విషయాన్ని భాను ఎందుకు గ్రహించడో నాకర్థంకాదు. ఉదయం తొమ్మిది గంటలకు ఇల్లొదిలివె డు అర్ధరాత్రి ఏ పన్నెండు గంటలకో, ఒంటిగంటకో రావడం మొదలెట్టాడు. అతను ఇంట్లో లేనిదే నాకు అన్నం సహించేదికాదు. నిద్ర మాట సరేసరి. పెళ్లయ్యాక పురుషునిలో ఈ అంకితభావం

లోపించడం ఎంతో బాధను నాకు కలిగించేది. పదకొండు గంటలదాకా బైట బాల్కనీలో కూర్చునేదాన్ని. మా బెడ్రూం ఒకటే సపరేట్‌గా వుండడం ఈ విషయంలో నాకు అనుకూలంగా తోచింది.


కొన్ని రోజుల తర్వాత చుట్టుపక్కలవాళ్ల ఆసక్తిని గమనించి బైటకు రావడం మానేశాము. అంత పెద్ద ఇంట్లోనూ నా స్థానం బెడ్రూం కిటికీవద్ద అయిపోయింది. అక్కడి నుండి నిస్తేజమైన కళ్లతో బైటికి చూస్తూ గంటలకు గంటలు గడిపేదాన్ని. నాపై ప్రేమ వుందన్న మనిషికి నా మనసులోని బాధ ఎందుకు అవగతం కాదో అని బుర్ర బద్దలు కొట్టుకుని ఆలోచించేదాన్ని. ఎంత రాత్రయినా అతను వచ్చాకనే నాకంటికి కునుకు పట్టేది.

నా మనోవేదన ముందు
నా క్షుద్బాధ ఎంత?
నా నిరీక్షణ చూసి నిద్ర ఆమడదూరం పారిపోయేది.

అతడే నా సర్వస్వం అన్న నా అభిప్రాయం ముందు నా శరీర రక్షణ, పోషణ అన్న విషయాలు బుద్బుద ప్రాయాలు.

ఉదయాన్నే భాను ఫ్రెష్‌గా ఉన్నప్పుడు అతని ప్రవర్తన మార్చుకొమ్మని కళ్లనీళ్లు పెట్టుకునేదాన్ని. పిల్లల భవిష్యత్తు నన్ను విపరీతంగా భయపెట్టేది. నా బాధనుచూసి నన్ను భాను ఎగతాళి చేసేవాడు. ఇరవై నాలుగు గంటలూ నీ కొంగు పట్టుకు తిరగమంటావా! నాకు బైట లక్ష పనులుంటాయి. నీలా ఇంట్లో కూర్చుంటే ఎలా గడుస్తుంది?'' అనేవాడు.

''పనులు మానుకొమ్మని నేను అనడం లేదు. రోజులో కొద్దిసేపు నాతో పిల్లలతో గడపండి చాలు. అంత ఇష్టం లేనివారు నన్ను పెళ్లెందుకు చేసుకున్నారు? ఆ స్నేహితులనే వెంటేసుకుని తిరగకపోయారా?'' అని వాదించాను.



మాటా మాటా పెరిగి ఇంట్లో పెద్ద యుద్ధం జరిగింది. అసలు చిత్రం ఏమిటంటే నాకునీతులు చెప్పే నా అత్తా మామలు అతని పక్షాన నిలవడం. ఇక అప్పటినుండి నేను ఇంట్లో నోరెత్తడం మానుకున్నాను.

ఈ గొడవ తర్వాత భానులో కొద్ది మార్పు వచ్చింది. రెండు మూడురోజులదా కా ఎక్కడికీ వెళ్లలేదు. పిల్లలతోకూడా సరదాగా ఆడారు. మునుపటి రోజులు మళ్లీ మా జీవితంలో ప్రవేశించాయని ఎంతో సంతోషించాను. ఇలాగే ఎప్పటికీ వుంటే సంసారంలో కలిగే ఆనందం, సౌఖ్యం అతనికి గుర్తుచేశాను. నేను చెప్పినదాంతో ఏకీభవించినట్టే కనిపించాడు. ఇక నా ఆనందానికి పట్టపగ్గాలే లేకుండా పోయాయి. గర్వంగా తలెత్తుకుని నలుగురిముందూ తిరిగాను.

నా సంతోషం మూణ్ణాళ్ల ముచ్చటే అయింది. పచ్చి నెత్తురు రుచిమరిగిన పులిలా అతను తాగుడును మరిచిపోలేకపోయాడు. అతని బుద్ధి మళ్లీ వక్రించింది. ఒకరోజు ఉదయం మామూలుగా ఆఫీసుకెళ్లి త్వరగా వచ్చేస్తానని వెళ్లినవాడు సాయంత్రం తూలు తూ వచ్చారు. ఆరోజు నేను పడ్డ మనోవ్యధ వర్ణనాతీతం!

ప్రేమంటే ఏమిటని ప్రశ్నించేవారికి
దానికి మేమే నిర్వచనమని
సమాధానం చెబ్దామని నేనముకుంటే
నా బ్రతుకునే సమాధానంలేని ప్రశ్నను
చేసిన నా నేస్తం!

ఎందుకు నీవిలా చేశావని అడగడానికి కూడా నోరుపెగలని మూగదాన్నయినాను నీముందు.

ఆరోజు సవివాళ్లంతా సినిమాకు వెళ్తామ నీ, సెలవు కావాలనీ అడిగితే వెళ్లమన్నాను. గుడిలో పురాణ కాలక్షేపం వుందని పెద్దవాళ్లి ద్దరూ వెళ్లారు. పిల్లలిద్దరూ బైట ఆడుకుం టున్నారు. భాను అస్తవ్యస్తమైన స్థితిలో ఇంటికొచ్చారు. వెంటనే భళ్లున వాంతి చేసుకున్నారు. అది చూడగానే నా గుండెలవి సిపోయాయి. అయినా తెలివి తెచ్చుకుని డ్రాయింగ్‌రూం కార్పెట్‌పై పడివున్న భా ను ని నా శక్తినంతా కూడదీసుకుని మంచం పైకి చేర్చాను. ఇంట్లోకెవరూ రాకుండా తలుపులు వేసి గదిమొత్తం శుభ్రం చేశాను. అదే పరిస్థితి రోడ్డుమీద జరిగి వుంటే ఏమయ్యేదో తలుచుకుని కంపించిపోయాను. ఆరోజు నాకనిపించింది. ఇక తాగుడునుండి భానును దూరంచేసే శక్తి నాకు లేదని. నేనే అతనినుండి దూరంగా వెళ్లిపోతే మంచిదనిపి ంచింది. అతను ఇలా మారిపోవడానికి కారణం నేనేనేమో అని మొట్టమొదటిసారి గా నాకనిపించింది. అర్ధరాత్రి సమయంలో మత్తు దిగాక భాను నన్ను దగ్గరకు తీసుకుం టే అదే మాట చెప్పాను. "నీవు లేకుంటే నేను బ్రతకలేనంటూ" బాధపడ్డాడు.

నేను క్షణాల్లో కరిగిపోయాను.

త్రాగకపోతే ఎంతో డిగ్నిఫైడ్‌గా కనిపిం చే భాను త్రాగాక భూతం ఆవహించినవాడి లా పిచ్చి పిచ్చి కేకలు, చేష్టలు చేస్తుంటే ఎవరితో చెప్పుకోవాలో తోచక గుండెలవిసే లా పిల్లల కంట పడకుండా ఏడ్చేదాన్ని.

ఎవరికి చెప్పుకోను నేస్తం

నా జీవిత వ్యధల గాథలు
ఎవరు వింపుతారు ప్రేమతో
నా ఎదలోని దిగులు అగాధాలు?

కానీ రమా ఇటువంటి క్లిష్ట పరిస్థితిలో కూడా నాకు తల్లిదండ్రులనుండి దూరమైన బాధ కలిగేదికాదు. నేనే మనస్ఫూర్తిగా నా భవిష్యత్తు ఎలా వున్నా భరించే నిర్ణయం తీసుకుని వారి గడప దాటిన విషయం మర్చిపోలేదు.

మన ప్రభుత్వం సారా నిషేధించింది. దీనివల్ల పల్లెల్లోని పేదవారి బ్రతుకులు మెరుగయ్యాయి. వారి భార్యల ముఖాలు నవ్వుతో నిండుకున్నాయి. మరి సిటీల్లోని మనలాంటి మధ్యతరగతి కుటుంబాల్లో మగ వారి మాటేమిటి? వారి స్థోమతను మించి వారి జీతాలనువాటికి వెచ్చిస్తుంటే పట్టించు కునేవారెవరు? వారి భార్యలుకూడా ఆడవా ళ్లేకదా! వారుకూడా బాధలకు అతీతులు కారుకదా! మధ్యతరగతి మగవారిలో ఎనభై శాతం మగవారికి తాము తమ భార్య మాటలు వింటే వారికి లోకువైపోతామని భావించే పురుషాహంకారం కనిపిస్తుంది. అందుకేనేమో భార్యలు ఎంత ఎక్కువగా నచ్చచెబితే అంత ఎక్కువగా చెడిపోతున్నారు అని నాకనిపిస్తుంది. ఫాల్స్ ప్రిస్టేజీకోసం పాకులాడే నాలాంటి స్త్రీలు అటు చావలేక, ఇటు వ్యసనపరుడైన మగడినుండి విడిపోయి బ్రతకలేక సమాజంలో పరువు మర్యాదలకు జడిసి రోజూ చస్తూ బ్రతుకులీడుస్తున్నారు. దీనికి లోపం ఎక్కడ వుంది? బాధ్యులెవరు?

ఇలా గుట్టుగా జరిగినా నా బ్రతుకుకు ఒక విధంగా బాగుండేదేమో! కానీ ఒకరోజు సడన్‌గా అతని ఫ్రెండ్ కృష్ణ అట భాను లేని సమయంలో వచ్చి భాను బాగా చెడిపోయాడనీ, మొత్తం ఇంటి బాధ్యతలు, ఆఫీసు బాధ్యతలూ నన్నే నిర్వర్తించమని ఉచిత సలహా చెప్పాడు. ఈ మధ్య భాను

## అదృష్టం

**కోర్టులో సీరియస్‌గా హత్యకేసు విచారణ జరుగుతోంది.**

**"నేను ఈ హత్య ముమ్మాటికీ చేయలేదు. నేను నిర్దోషిని" భోరుమన్నాడు ముద్దాయి.**

**"సరే అలాగే అనుకుందాం. నువ్వు హత్య చేస్తుండగా ఎవరైనా చూశారా?" తెలివిగా అడిగాడు న్యాయవాది.**

**"అదృష్టవశాత్తు ఎవ్వరూ చూడలేదండి" చెప్పి నాలుక్కరుచుకున్నాడు ముద్దాయి.**

**— పాలగ్రామ వెంకటగిరి (టంగుటూరు)**



పరాయి స్త్రీలవెంట తిరగడంకూడా తాను చూశానని నన్ను మభ్యపెట్టాడు. కానీ నేను నమ్మలేదు. భాను కళ్లెదురుగా చెడుతిరుగుళ్లు తిరుగుతున్నా వారించని మీరు స్నేహితులే కారని అతన్ని బాగా చివాట్లు పెట్టి పంపాను. ఈ వైనం అతనితో ఆగిపోలేదు. రోజూ ఎవరెవరో భాను స్నేహితులమని చెప్పి అతని ప్రవర్తనపై నాకెన్నో చాడీలు చెప్పేవారు. మా ఇద్దరి దూరాన్ని పెంచడానికి వారు చేసే ప్రయత్నాలను గమనించి దుఃఖంతో కుమిలిపోయేదాన్ని. వారందరూ భానును మించిన వ్యసనపరులని వారి వాలకాన్ని చూసి నేను గమనించాను. ఎన్ని ఇతర వ్యసనాలున్నా భానుకు స్త్రీలోలత్వం వుండేది కాదని నాకు గట్టి నమ్మకం. ఈ ఒక్క విషయంలో మాత్రం నేను చాలామంది స్త్రీలకంటే అదృష్టవంతురాల్ని. కానీ పరాయి మగవారు ధైర్యంగా నా ఇంటికి వచ్చి నా మనిషిపై దుష్ప్రచారం చేయడానికీ, వారిముందు నన్ను "భర్తను కంట్రోల్‌లో పెట్టుకోలేని అసమర్థురాలిగా" నిలబెట్టడానికీ అవకాశం ఇచ్చిన భానుపై పీకలదాకా కోపం వచ్చింది. ఇటువంటివారిని స్నేహితులుగా నమ్మిన భాను జీవితంలో కోల్పోతున్న దేమిటో గ్రహించకపోవడం అతనిపై నాకు జాలిని కలిగించేది.

ఒకరోజు కంట్రోల్ చేసుకోలేని ఆవేశంతో అతని చొక్కా పట్టుకుని నిలదీసి అన్నీ అడిగేశాను. నాలో ఘనీభవించిన బాధా అగ్నిపర్వతాలు ఒక్కసారిగా బద్దలై కన్నీటి రూపంలో లావా ద్రవించింది. మా మధ్య సఖ్యత లేదని గమనించి వారంతా ధైర్యంగా ఇంటికి వచ్చి కట్టుకథలు చెప్పి అగ్నికి ఆజ్యం పోస్తున్నారనీ, వారికి ఆ అవకాశం ఇవ్వరాదనీ భానుకు నచ్చజెప్పాను. (అతను తర్వాత కోపంగా వారందరితో ఈ విషయమై పోట్లాడినట్లు మళ్లీ వాళ్లే వచ్చి నాతో చెప్పారు!)

నీ గుండెలో గువ్వలా సేద తీరాలని వచ్చిన నన్ను

రెక్కలు తెగిన పక్షినిచేసి నీకు నేనేం అపకారం

చేశాను కన్నా? అని కన్నీళ్లతో అతని చొక్కా తడిపేశాను.

ఇలా నవ్వలేక ఏడుస్తూ, పిల్లలముందు ఏడవలేక నవ్వుతూ అసలు నేనెవరినో మరిచి, నా వ్యక్తిత్వం ఉనికినే విడిచిపెట్టి చావలేక బతుకుతున్న సమయంలో హఠాత్తుగా భానుకు ఒకరోజు రాత్రి ఫిట్స్ వచ్చాయి. వెంటవెంటనే వాంతులై ఒక అరగంటలో మనిషి తోటకూర కాడలా వేలాడిపోయారు. వెంటనే నర్సింగ్‌హోమ్‌లో చేర్పించాము. అతని బ్రెయిన్ స్కానింగ్ తీసి మెదడులో నరాలు బాగా దెబ్బతిన్నాయని, దానికితోడు లివర్, లంగ్స్‌కూడా ఎక్కువ మద్యపానంవల్ల, స్మోకింగ్‌వల్ల పాడైనాయని, ఇకముందు ఏమాత్రం అశ్రద్ధ చేసినా ప్రాణాలకే ప్రమాదమని హెచ్చరించారు. నాలుగు రోజులు హాస్పిటల్‌లో ఉన్న తర్వాత డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చాము. నాలుగు రోజులుగా తాగకపోవడంవల్లనయితేనేమి, రెస్టు తీసుకోవడంవల్లనేయితేనేమి భాను ముఖం తేటగా కనిపించింది. అటువంటి పరిస్థితుల్లో నన్ను తన ప్రక్కనుంచి

కదలనిచ్చేవారుకాదు. అన్నంకూడా తనతో పాటు అక్కడే తినేదాన్ని చేతులు కాలాక ఆకులకోసం వెదుక్కునే మనస్తత్వం నాకత నిలో అప్పుడు కనిపించింది. తీరిక దొరకడం తో నాకు బోలెడన్ని కబుర్లు చెప్పేవారు. అతని కండిషన్ చూసి నేను కంట తడిపెడితే జోక్స్ చెప్పి నవ్వించేవారు.

రమా! చాలామంది మగవారు ఎంతటి స్వార్థపరులో అని ఆ క్షణం నాకు తోచింది. తాము బాగా వున్నప్పుడు తమకన్నీ అమరు తున్నప్పుడు భార్యను, పిల్లలను పట్టించుకో రు. తమకేదైనా అయితే తమ సర్వస్వం కుటుంబసభ్యులే అయినట్టు ప్రవర్తిస్తారు.

అందుకే ఏ ఆడదీ కోరుకోని విచిత్రమై న కోరిక ఈ వారం రోజులబట్టి నా మనసు తొలుస్తోంది. అదేమిటో తెలుసా రమా! భాను ఎప్పుడూ అనారోగ్యంతో మంచం పట్టి వుంటే బాగుంటుందని! ఈ అభిమా నం, ఆత్మీయత శాశ్వతం కావాలన్న నా స్వార్థం అంతటి కోరరాని కోరికను నాకు కలిగించిందేమో!

ఆదివారాలయినా ఒక్క నిమిషంకూడా ఇంట్లో వుంచకుండా తమతో తీసుకువెళ్లే వ్యసనాలపాలుచేసిన అతని స్నేహితులు ఈ వారం రోజులుగా ఒక్కసారికూడా మా ఇంటి ఛాయలకు రాలేదు. నా ఉద్దేశ్యం ప్రకారం భవిష్యత్తుపై తమ జీవితంలో ఒక లక్ష్యం, నిశ్చితాభిప్రాయం లేని వ్యక్తిత్వ హీనులే మత్తు పదార్థాలకు బానిసలవుతారు. భానును ఆ ప్రలోభాలకు లొంగకుండా చేయడానికి నా ఒక్కదాని ప్రేమ సరిపోలేదే మో! అతనికి ఈ వారం రోజులుగా వారి స్నేహితుల స్వభావాలను విపులీకరించి విడ మర్చి చెప్పాను. జీవితాంతం నీకు తోడునీడ గా నేనుండగా ఇతరుల సహాయం, ఓదార్పు అక్కర్లేదని ధైర్యం చెప్పాను.

దానితో భానులో మునుపెన్నడూ లేనం తగా ఎంతో మార్పు వచ్చింది. "ఇకముందు

---

## జలాంతర్గామి



ఒక పశ్చిమ జర్మన్ సంస్థ నిర్మించిన పెంగ్విన్ అనే 3.5 మీ. పొడవుగల జలాంతర్గామి మనుష్యులు లేకుండా రిమోట్ కంట్రోల్ పద్ధతిలో నడుస్తుంది. ఒక కేబిల్ ద్వారా దానికి అందే ప్రేరణల సాయంతో సముద్రం అడుగున ఉన్న అయస్కాంతవు గములు మొదలైనవాటిని అది గుర్తిస్తుంది. నీటి సాంద్రత, ఉష్ణోగ్రత, ఉప్పుశాతం, ప్రవాహ వేగం మొదలైన వివరాలు అది సేకరిస్తుంది.

— శ్రీశారద (వా।। దేవుపల్లి)

నేను ఎవరు పిలిచినా అటువంటి చోట్లకు వెళ్లను. నా ఇల్లు, ఆఫీసే నా ప్రపంచంగా వుంటాను. ఇకనుండి మన నలుగురం సంతోషంగా వుందా''మని నన్ను దగ్గరకు తీర్చుకుని ఓదార్చారు. ఎండి బీటలువారిన నా హృదయంలో ఈ మాటలు పన్నీటి జల్లులు కురిపించాయి. ఇది నిజం కావాలని వెయ్యి దేవుళ్లకు మొక్కుకున్నాను.

"రమణీ నీకొక విచిత్రం ఇక్కడ తెలియజేయాలి. తామెంతో బలవంతులమ నీ, తెలివిగలవారమనీ విర్రవీగే మగవారు తమకే చిన్న ఆపద కలిగినా ఆడవారిమీద ఆధారపడతారు. అందుకేనేమో ఎంతటి వ్యసనపరుడైనా తనకంటూ ఒక ఇల్లు ఏర్పరచుకుని తమకవసరం అనిపించినప్పుడు భార్య దగ్గర స్వాంతన పొందుతాడు. ఇందు కేనేమో మన దేశంలో కుటుంబ వ్యవస్థ ఇంకా పటిష్టంగా వుంది. ఈ కారణంగానే నాకు మన స్త్రీ జాతిమీద ఎనలేని గౌరవం. ఆడదే లేకుంటే మగవాడు ఇంత మనశ్శాం తిగా బ్రతకలేడేమో! స్త్రీ తాను మగాడిమీద ఆధారపడినా, కష్టం కలిగినప్పుడు అతనికి తానే ఆధారమై ఊతనిస్తుంది. ఏమైతేనేం పెళ్లయిన తరువాత పదకొండేళ్లకు నేను కొద్దిగా మనస్ఫూర్తిగా నవ్వగలుగుతున్నాను. కంటినిండా నిద్రపోగలుగుతున్నాను. నాకు ఇటువంటి జీవితం చాలు.

"రమా! నా ఈ ఉత్తరాన్ని చదివి చాదస్తంగా కొట్టిపారేయక కాస్త నిదానంగా ఆలోచించు. నా జీవిత కథలో నీ జీవితానికి పనికివచ్చే విషయాలు తోస్తాయేమో! నీ వయసు, నా వయసు ఇంచుమించు ఒకటే అయినా నా పెళ్లి మేజర్ కాగానే జరిగిపోయి ంది. ఇప్పుడు నీకు ఆలోచనాశక్తి పెరిగింది. పరిసరాలను, వ్యక్తులను అర్థంచేసుకోగలస్థి యిలో నీవున్నావు. కాబట్టి ఆలోచించి అడుగు ముందుకు వేయి. నీ తల్లిదండ్రుల నుకూడా ఒప్పించగలిగితే మంచిది. ఎవరు న్నా లేకున్నా నీకు నేనున్నాను. చిన్న వయసులోనే వైవాహిక జీవిత ఒడిదుడుకుల ను చవిచూపినదాన్ని. నాకు దొరకనితోడు, అండ నీకు నేనిస్తాను. ఆల్ ద బెస్ట్. ఇక వుంటాను. భాను ఆఫీసునుండి వచ్చే టైం అయింది. నీ జవాబుకోసం ఎదురుచూస్తూ వుంటాను.

ఇట్లు
నీ ప్రియ స్నేహితురాలు
లక్ష్మి

ఉత్తరాన్ని చదవడం ముగించిన రమణి కళ్లు నీటితో నిండిపోయాయి. తప్పుడు పనులు మగవాడు చేసినా, దానికి శిక్ష ఆడది అనుభవించవలసిందేనా? లౌ మేరేజ్ చేసు కుని ఎవరి అండదండలు లేకున్నా ఎంతో గుండెధైర్యంతో జీవితాన్ని ఒంటరిగా ఎదు ర్కొని ఓర్పుతో, నేర్పుతో చక్కదిద్దుకున్న లక్ష్మి జీవితం నాకు భవిష్యత్తును అందంగా మలచుకోవడానికి మార్గదర్శకం కావాలి. కొండంత ధైర్యం నాకు కలిగించినందుకు రేపే థాంక్స్ చెబుతూ లక్ష్మికి జవాబు రాయాలి అనుకుంటూ తృప్తిగా నిద్రలోకి జారుకుంది రమణి. "ఇల్లే ఇలలో స్వర్గమనీ... ఇల్లాలే ఇంటికి దేవతనీ..." అని పాడుకుంటూ.